# Which is called as grain alcohol?

విజేత

For Feedback... vijetha.nt@gmail.com

Dr. Krupakar Pendli
Centre Head
Urbane junior colleges
7893774888



## ALCOHOLS

Continued from 25th November..

**From Starch:** A suspension of starch is made by heating with water at 50°C.

- Germinated barley called malt is added. Malt contains diastase, which converts starch to maltose.

$$2(C_6H_{10}O_5)_n + nH_2O \xrightarrow{DIASTASE} nC_{12}H_{22}O_{11}$$

- The mixture is cooled to 30°C and yeast is added. An enzyme, maltase produced by yeast converts maltose into glucose.

$$C_{12}H_{22}O_{11} + H_2O \xrightarrow{MALTASE} 2C_6H_{12}O_6$$

- Zymase converts glucose to ethyl alcohol.

$$C_6H_{12}O_6 \xrightarrow{ZYMASE} 2CH_3CH_2OH + 2CO_2$$

- Methyl alcohol is prepared from water gas enriched with $H_2$ in presence of oxides of chromium and zinc. It is also prepared by the partial oxidation of methane.

$$CO + 2H_2 \xrightarrow{ZnO,\ Cr_2O_3,\ 200atm,\ 600K} CH_3OH$$

$$2CH_4 + O_2 \xrightarrow{Cu,\ 250^0C,\ 100atm} 2CH_3OH$$

- **Mineralised methylated spirit :** 90% rectified spirit +9% methyl alcohol +1% petroleum oil and a purple dye.
- **Industrial methylated spirit :** 95% rectified spirit +5% methanol.
- Denatured alcohol is unfit to consume as it contains $CuSO_4$, pyidine or methanol. Industrial alcohol is also made unfit for drinking by adding methyl alcohol.

### Physical properties of Alcohols:

- Alcohols have higher boiling points than hydrocarbons, ethers, aldehydes and ketones of comparable molecular masses. Alcohols have greater intermolecular attractions arising due to intermolecular hydrogen bonds. The tendency of formation of hydroegn bonds is $1^0 > 2^0 > 3^0$ alcohols
- The boiling points of alcohols increase with an increase in molecular mass arising due to vander Waals forces.
- Alcohols and ethers are functional isomers but the boiling point of alcohol is greater than corresponding ether due to formation of intermolecular hydrogen bonds.
  Eg. Order of boiling points : Methanol < Ethanol < Propanol < Butanol.
- In case of alcohols with same alkyl group, boiling point decreases with increasing branching.
  Eg. n–Butyl alcohol > Iso butyl alcohol > tert. Butyl alcohol.
- Alcohols are soluble in water due to hydrogen bonding between molecules of alcohol and water.
- Solubility in water decreases with an increase in the size of non polar hydrophobic alkyl group, which resists dissolution.
  Eg. Order of solubility : $CH_3CH_2OH > CH_3CH_2CH_2CH_2OH > CH_3(CH_2)_4CH_2OH$
- Among isomeric alcohols, solubility decreases with increase in surface area.
  Eg. tert. Butyl alcohol > Isobutyl alcohol > n–Butyl alcohol.
- The boiling point of methanol is 670C. Methanol is highly poisonous in nature. Ingestion of even small quantities can cause blindness and large quantities causes even death.
- Ethanol is a sweet smelling colourless liquid. It is soluble in water as well as organic solvents. Its boiling point is 78.1°C
- Ethyl alcohol has burning taste and burns with blue flame. A mixture of 95.6% ethyl alcohol and 4.4% water forms constant boiling mixture called as azeotropic mixture. Since it forms an addition compound with $CaCl_2$, it cannot be used for drying ethyl alcohol.
- Ethyl alcohol is obtained from starchy grains and so is called as grain alcohol and as it is a constituent of wines, it is called as spirit of wine

### Chemical properties:



JEE MAIN Special

The hydroxyl group present in alcohols is a very reactive group and the characteristic reactions of alcohols are the **reactions of –OH group**

- The reactions of hydroxyl group consists of either cleavage of C – O bond of the cleavage of O – H bond.
- 'C – O bond is weaker in the case of tertiary alcohols due to +I effect of alkyl groups while O – H bond is weaker in primary alcohols as electron density increases between O – H bond and hydrogen tends to separate as a proton.
- Hence in **O – H cleavage, the order of reactivity is Primary > Secondary > Tertiary** and in **C – O cleavage the order of reactivity is Tertiary > Secondary > Primary**.
- During O – H cleavage proton is given out showing that alcohols are **acidic in nature**.
- However, alcohols are weaker acids than water. This is because the alkyl groups in alcohols have +I effect.
- Hence the following order is followed in the acidic nature of alcohols.
  **$CH_3OH$ > Primary alcohol > Secondary alcohol > Tertiary alcohol**
- In general the reactions of alcohols may be divided into following three categories.
  **(a)** Reactions involving the cleavage of O – H bond [C – O – H]with substitution or removal of hydrogen as proton(i.e., **alcohols act as nucleophiles**)
  **(b)** Reactions involving the cleavage of carbon – oxygen bond [C – OH] with substituion or removal of –OH group (i.e., **aclohols acts as electrophiles**).
  **(c)** Reactions involving both the cleavage of alkyl and the hydroxyl groups of the alcohol molecules.

### Reaction with Metals:

Alcohols react with metal to form metal alkoxide and evolve $H_2$. This reaction is acid – base reaction.

$$R-OH + M \rightarrow R-OM + \frac{1}{2}H_2 \ (M = Na, K\ etc)$$

$$Eg:\ C_2H_5OH + K \rightarrow C_2H_5OK + \frac{1}{2}H_2$$

- Metal hydrides react with alcohol and evolve $H_2$ gas.

$$R\text{-}OH + MH \rightarrow R-OM + H_2 \ (M = Na, K\ etc)$$

### Dehydration of Alcohols:

Alcohols when heated in presence of conc. $H_2SO_4$ (170 – 180°C) or $H_3PO_4$, $Al_2O_3$ or $P_2O_5$ undergoes dehydration to form alkene.

**Eg:** $CH_3-CH_2-OH \xrightarrow{H_2SO_4,\ 160^0C} H_2C=CH_2 + H_2O$

- Order of ease of dehydration of alcohols: **$3^0 > 2^0 > 1^0$**
- Stability order of alkene: More substituted alkene is more stable (due to hyper conjugation)
- Ease of dehydration:



- Alcohols when heated with conc. $H_2SO_4$ at 383 K (110°C) give dialkyl sulphate and at 413 K (140°C) give ether. At 443 – 453 K (170 – 180°C) they give alkene.
- Alcohols when heated with alumina ($Al_2O_3$) at 513 – 523 K (240 –250°C) give ether and at 633 K (380°C) give alkene.
- No rearrangement takes place in $E_2$ mechanism.

**Note:** Primary alcohols undergo dehydration by $E_2$ mechanism(tertiary or neo carbon is not present at $\beta$ poistion) while secondary and tertiary alcohol undergo dehydration by $E_1$ mechanism.

- Regardless the type of alcohol, however, strong acid is always needed to protonate the O atom to form a good leaving group.
- With $1^0$ alcohols, however, loss of the leaving group and removal of a proton occur at the same time, so that no highly unstable primary carbocation is generated.

### Rearrangement in the Alicyclic ring:

In case of cyclic alcohols whenever a carbocation is formed outside the next carbon atom of a ring, ring expansion may takes place.

**Examples of ring expansion:**




**Reaction with HX:** The reaction of alcohols with HX (X = Cl, Br) is a general method to prepare primary, secondary and tertiary alkyl halide.

$$CH_3-CH_2-OH \xrightarrow{HBr} CH_3CH_2Br + H_2O$$

- More substituted alcohols usually react more rapidly with HX.
- Order of reactivity of alcohols with HX is **Tertiary > Secondary > Primary**.
- Primary alcohols form R – X by $S_N{}^2$ reaction while secondary and tertiary alcohols form R–X by $S_N{}^1$ reaction.
- Because carbocation is formed in $S_N{}^1$ reaction of secondary and tertiary alcohols with HX, carbocation rearrangement is also possible.

**Reaction with $PX_5$:** The treatment of $PX_5$ with primary and secondary alcohols forms an alkyl halide.

$$R-OH + PCl_3 \rightarrow R-Cl + H_3PO_3$$

$$R-OH + PCl_5 \rightarrow R-Cl + POCl_3 + HCl$$

### Oxidation of Alcohols:

Alcohols are oxidized to carbonyl compounds depending on the type of alcohol and reagent.

- Oxidation occur by replacing C – H bond on the carbon bearing OH group by C – O bond.
- Primary alcohols are oxidized to either aldehyde or to carboxylic acids by replacing either one or two C – H bonds by C – O bonds.

$$R-CH_2-OH \xrightarrow{[O]} R\text{-}CHO \xrightarrow{[O]} R\text{-}COOH$$

- Secondary alcohols are oxidized to ketones by replacing one C – H bond by a C – O bond.

$$R_2-CH-OH \xrightarrow{[O]} R_2-C=O$$

- Tertiary alcohols have no H atom on the carbon with OH group, so they are not oxidized.




- Oxidation with Ceric ammonium nitrate (CAN) is a very selective reagent for the mild oxidation of primary alcohol. The reagent also oxidise aromatic methyl group into – CHO.

$$CH_3-CH_2-OH \xrightarrow{CAN} CH_3-CHO$$




- **Manganese dioxide ($MnO_2$)** is selective and mild oxidant. It is specific for **allylic and benzylic alcohols**.

$$H_2C=CH-CH_2-OH \xrightarrow{MnO_2} H_2C=CH-CHO$$

**Oppenauer Oxidation:** The reaction involves the oxidation of secondary alcohols with a ketone and a base to the corresponding ketone of the alcohol.

$$R_2-CH-OH \xrightarrow[CH_3-CO-CH_3]{Al(OCMe)_3} R-CO-R + CH_3-CH(OH)-CH_3$$

**Haloform reaction:** Compounds having methyl keto group react rapidly with halogen in presence of a base to form haloform.

$$R-CO-CH_3 + 3X_2 + 4NaOH \rightarrow CHX_3 + RCOONa$$

- Ethyl alcohol gives positive haloform test.

$$C_2H_5OH + NaOCl \xrightarrow{NaOH + Cl_2} CHCl_3 + HCOONa$$

- Secondary alcohols having $-CH(OH)-CH_3$ group also give haloform test.

**Esterification reaction:** Treatment of a carboxylic acids with an alcohol in presence of an acid catalyst forms an ester. This reaction is called a Fischer esterification.

$$R-COOH + R^1-OH \underset{}{\overset{H_2SO_4}{\rightleftharpoons}} RCOOR^1 + H_2O$$

- This reaction is an equilibrium. According to Lechatilier's principle, it is driven to the right excess of alcohol or by removing the water is it is formed.

**Note:** Esterification of a carboxylic acids occur in the presence of acid but not in the presence of base. Base removes a proton from the carboxylic acids forming a carboxylate anion, which do not react with an electron rich nucleophile.

### Uses of Ethanol:

1. Ethanol is used to prepare alcoholic beverages
2. Ethanol is used as solvent in perfumes, paints, varnishes, dyes etc.
3. Ethanol is used as preservative for biological specimens.
4. Ethanol is used to prepare acetaldehyde, acetic acid, chloroform, iodoform, ethyl iodide etc.
5. Ethanol is used as antifreeze in car radiators, spirit lamps and as antiseptic.
6. Ethanol is used to prepare power alcohol and natalite, a substitute to petrol.

# భారత రాజ్యాంగానికి చిహ్నం ఏది?

విజేత

For Feedback...
vijetha.nt@gmail.com

## భారత రాజ్యాంగం చారిత్రక పరిణామ క్రమం

**ఇటీవల ఏ పోటీ పరీక్షలో అయినా రాజ్యాంగం గురించి ఎక్కువ ప్రశ్నలు అడుగుతున్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించి 70 ఏండ్లయిన సందర్భంగా రాజ్యాంగం, దాని చారిత్రక పరిణామ క్రమానికి సంబంధించిన అంశాలు పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కోసం..**

**రాజ్యాంగం-అర్థం**

- రాజ్యాంగం అనేది ప్రజాస్వామిక దేశాల్లో సర్వోన్నత శాసనం. రాజ్యాంగ భావనను శాస్త్రీయంగా వివరించిన మొదటి తత్వవేత్త అరిస్టాటిల్. భారత రాజ్యాంగ వికాసానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. రాజ్యాంగం ప్రస్తుత రూపు సంతరించుకోవడానికి ఎన్నో చట్టాలు, ఉద్యమాలు, సంస్కరణలు దోహదం చేశాయి. రాజ్యాంగ పరిణామ క్రమాన్ని ఆరు దశలుగా అధ్యయనం చేయవచ్చని బీసీ రావత్ పేర్కొన్నారు. 1600 నుంచి 1950 మధ్య కాలాన్ని మొత్తం ఆరు దశలుగా విభజించారు. ఈ ఆరు దశల కాలంలో అనేక చట్టాలు రూపొందాయి. ఆ చట్టాలు రాజ్యాంగ ఆవిర్భావానికి దోహదపడ్డాయి.

### వివిధ దశలు- చట్టాలు

**మొదటి దశ (1600-1773)**

**రాయల్ చార్టర్**

- రాణి ఎలిజబెత్–I 1600, డిసెంబర్ 31న ఈస్టిండియా కంపెనీకి వ్యాపారం చేసుకునేందుకు అనుమతిస్తూ ఒక రాయల్ చార్టర్‌ను మంజూరు చేసింది. ఈ చట్టం ద్వారా ఈస్టిండియా కంపెనీ భారతదేశంలో వ్యాపారంతోపాటు పాలనా అధికారాన్ని సంపాదించుకుంది. మద్రాస్, బొంబాయి, బెంగాల్ రాష్ట్రాలను స్వాధీనం చేసుకుంది.

**రెండో దశ (1773-1858)**

**1773 రెగ్యులేటింగ్ చట్టం**

- ఇది రాజ్యాంగ రచనకు మొదటి చట్టం. కంపెనీ పాలన నియంత్రణ, బెంగాల్ గవర్నర్ జనరల్ పదవి ఏర్పాటు, కేంద్రీకృత పరిపాలనకు నాంది, సుప్రీంకోర్టు ఏర్పాటు, నలుగురు కార్యనిర్వాహక సభ్యులు ఈ చట్టంలోని ముఖ్యాంశాలు.

**1784 పిట్స్ ఇండియా చట్టం**

- 1773 రెగ్యులేటింగ్ చట్టంలో లోపాలను సవరించడానికి బ్రిటిష్ పార్లమెంటు 1784లో ఈ చట్టాన్ని ఆమోదించింది. నాటి బ్రిటిష్ ప్రధాని విలియం పిట్స్ ప్రతిపాదించడంతో ఈ చట్టాన్ని పిట్స్ ఇండియా చట్టంగా వ్యవహరిస్తారు. ద్వంద్వ పాలనకు నాంది, కంపెనీ వాణిజ్య, రాజకీయ విధుల విభజన, కార్యనిర్వాహక సభ్యుల సంఖ్య మూడుకు తగ్గింపు, బోర్డ్ ఆఫ్ కంట్రోల్ అనే నూతన విభాగం ఏర్పాటు ఈ చట్టంలోని అంశాలు.

**చార్టర్ చట్టం- 1793**

- గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా అధికారాలను విస్తృతం చేయడం, కంపెనీకి వ్యాపార గుత్తాధిపత్యాన్ని మరో 20 ఏండ్లు పొడిగించడం, బోర్డు కార్యదర్శి పార్లమెంటులో కూర్చోవడానికి అనుమతించడం దీనిలోని అంశాలు.

**చార్టర్ చట్టం- 1813**

- కంపెనీ పాలనను 20 ఏండ్లు పొడిగించడం, ఇంగ్లండ్ పౌరులకు వ్యాపార నిర్వహణ స్వేచ్ఛ, క్రైస్తవ మిషనరీలకు అనుమతి, ఆంగ్లభాష విద్యావ్యాప్తి మొదలైనవి దీనిలోని ప్రధాన అంశాలు.

**చార్టర్ చట్టం- 1833**

- బెంగాల్ గవర్నర్‌ను భారత గవర్నర్ జనరల్‌గా మార్పు, తేయాకు లేదా చైనా వ్యాపార ఆంక్షలు తొలగింపు, లా కమిషన్‌ను ఏర్పాటు, సివిల్స్ పరీక్షల్లో భారతీయులకు అవకాశం, బానిస వ్యవస్థ రద్దు, కంపెనీ పాలన మరో 20 ఏండ్లు పొడిగింపు, సివిల్ సర్వీస్ నియామకాల్లో బహిరంగ పోటీ పద్ధతి ఈ చట్టంలోనిముఖ్యాంశాలు.

**చార్టర్ చట్టం- 1853**

- ఇది చివరి చార్టర్ చట్టం. కార్యనిర్వాహక శాఖ నుంచి శాసన శాఖను వేరుచేయడం, కేంద్ర శాసనసభ ఏర్పాటు, పోటీ పరీక్షలు ప్రారంభం, కంపెనీ పాలన మరో 20 ఏండ్లు పొడిగింపు ఇందులోని ప్రధాన అంశాలు.

**మూడో దశ (1858-1909)**

**1858 భారత ప్రభుత్వ చట్టం**

- 1857 సిపాయిల తిరుగుబాటు ఈ చట్టం ఏర్పడటానికి ప్రధాన కారణం. గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా




హోదా 'వైస్రాయ్ ఆఫ్ ఇండియా'గా మార్పు, బ్రిటిష్ రాణి ప్రత్యక్ష పాలన ఈ చట్టంలోని ప్రధానాంశాలు. ఈ చట్టాన్ని ఈస్టిండియా కంపెనీ పాలనకు చరమగీతంగా, బ్రిటిష్ పాలనకు పునాదిగా చెప్పవచ్చు.

**1861 కౌన్సిల్ చట్టం**

- గవర్నర్ జనరల్‌కు ఆర్డినెన్స్‌లను జారీచేసే అధికారం కల్పించడం, ఆదాయపు పన్నును ప్రవేశపెట్టడం, బడ్జెట్ విధానం, హైకోర్టు వ్యవస్థ ప్రారంభం, పోర్ట్‌ఫోలియో, కార్యనిర్వాహక సభ్యుల సంఖ్య ఐదుగురికి పెంచడం ఇందులోని ముఖ్యాంశాలు.

**1862 కౌన్సిల్ చట్టం**

- పరోక్ష ఎన్నికల విధానాన్ని ప్రవేశపెట్టడం, కేంద్ర శాసనసభకు ఆరుగురు భారతీయులను నామినేట్ చేసే అధికారాన్ని గరవ్నర్ జనరల్‌కు కల్పించడం ప్రధాన అంశాలు.

**నాలుగో దశ (1909-1935)**

**1909 భారత కౌన్సిల్ చట్టం**

- ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు, దేశ విభజనకు పునాది, కేంద్ర శాసనసభ్యుల సంఖ్య 60కి పెంపు, కేంద్ర, రాష్ట్ర శాసనమండళ్లలో సభ్యుల సంఖ్య పెంపు ప్రధానమైనవి.

**భారత ప్రభుత్వ చట్టం- 1919**

- రాష్ట్రాల్లో డయార్కి, కేంద్రంలో ద్విశాసన వ్యవస్థ, మహిళలకు ఓటుహక్కు, సిక్కులకు ప్రత్యేక నియోజకవర్గాలు, రైల్వేబడ్జెట్‌ను వేరు చేయడం, హైకమిషనర్, ఆడిటర్ జనరల్ పదవుల ఏర్పాటు ఈ చట్టంలోని ముఖ్యాంశాలు.

**సైమన్ కమిషన్-1927**

- కొత్త రాజ్యాంగంతో భారతదేశ పరిస్థితులు ఎలా ఉంటాయనే విషయాలపై ఒక నివేదిక తయారు చేయాలని సర్ జాన్ సైమన్ అధ్యక్షతన ఏడుగురు సభ్యులతో చట్టబద్ధమైన కమిషన్‌ను బ్రిటిష్ ప్రభుత్వం 1927లో ఏర్పాటు చేసింది. ఇందులో సభ్యులంతా ఆంగ్లేయులు కావడంతో అన్ని రాజకీయ పార్టీలు దీన్ని బహిష్కరించాయి.

**రౌండ్ టేబుల్ సమావేశాలు**

**దీపావళి ప్రకటన–1929:** సైమన్ కమిషన్ నివేదికతోపాటు దేశంలో రాజ్యాంగ సంస్కరణలపై చర్చకు 'లండన్‌లో రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయని, భారత్‌కు త్వరలో స్వతంత్ర ప్రతిపత్తి కల్పించడం బ్రిటిష్ విధానమని గవర్నర్ జనరల్ లార్డ్ ఇర్విన్ 1929, అక్టోబర్ 31న ప్రకటించారు.

**తొలి రౌండ్ టేబుల్ సమావేశం:** దీనికి 89 మంది ప్రముఖులు హాజరై రాజ్యాంగ స్వరూపంపై చర్చించారు.

**రెండో రౌండ్ టేబుల్ సమావేశం**

- ఇర్విన్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం గాంధీజీ సమావేశానికి హాజరయ్యారు. 107 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశం ఏకాభిప్రాయానికి రాలేదు.

**మూడో రౌండ్ టేబుల్ సమావేశం**

- ఈ సమావేశానికి 46 మంది హాజరయ్యారు. మూడు రౌండ్‌టేబుల్ సమావేశాలకూ హాజరైన ప్రముఖులు అంబేద్కర్, సరోజిని నాయుడు, తేజ్ బహదూర్ సప్రూ.

**రాజ్యాంగంలోని షెడ్యూళ్లు వాటికి సంబంధించిన అంశాలు**

| షెడ్యూలు | అంశాలు/విషయాలు |
|---|---|
| 1. | రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పేర్లు |
| 2. | ప్రముఖుల జీతభత్యాలు |
| 3. | ప్రముఖుల పదవీ ప్రమాణ స్వీకారాలు |
| 4. | రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం |
| 5. | షెడ్యూలు తెగలు, ప్రాంతాల ప్రాతినిధ్యం |
| 6. | ఆదివాసులకు, ఏజెన్సీలకు ప్రత్యేక ప్రతిపత్తి |
| 7. | కేంద్ర–రాష్ట్రాల మధ్య అధికార విభజన |
| 8. | అధికార భాషలు |
| 9. | భూ సంస్కరణలు (1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు) |
| 10. | పార్టీ ఫిరాయింపులు (1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు) |
| 11. | పంచాయతీ విధులు (1992లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు) |
| 12. | మున్సిపాలిటీ విధులు (74వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992లో చేర్చారు. |

**ఐదో దశ (1935-1947)**

**1935 భారతప్రభుత్వ చట్టం**

- బ్రిటిష్‌వారు చేసిన రాజ్యాంగ సంస్కరణ చట్టాల్లో ఇది చాలా విస్తృతమైనది. ఈ చట్టం 1937, ఏప్రిల్ 1న అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగానికి ప్రధాన

డి. సైదులు నాయక్
లెక్చరర్
ప్రభుత్వ జూనియర్ కాలేజి
జహీరాబాద్
9908569970



మూలాధారంగా ఈ చట్టాన్ని పేర్కొంటారు. ఈ చట్టంలో మొత్తం 321 అధికరణలు, 10 షెడ్యూళ్లు ఉన్నాయి. రాష్ట్రాల్లో డయార్కి రద్దు, కేంద్రంలో ఏర్పాటు, కేంద్రంలో శాసనసభ్యుల సంఖ్య పెంపు, రాష్ట్రాల్లో ద్విసభా విధానం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫెడరల్ కోర్టు ఏర్పాటు దీనిలోని ప్రధాన అంశాలు.

**లిన్‌లిత్‌గో (ఆగస్టు) ప్రతిపాదనలు**

- భారత వైస్రాయ్ లార్డ్ లిన్‌లిత్‌గో 1940, ఆగస్టు 8న రాజ్యాంగ సంస్కరణలపై కొన్ని ప్రతిపాదనలు చేశారు. దీన్నే ఆగస్టు ప్రతిపాదన అంటారు.

**క్రిప్స్ ప్రతిపాదనలు**

- బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ 1942, మార్చి 11న క్యాబినెట్ మంత్రి స్టాఫర్డ్ క్రిప్స్‌ను భారత్‌కు పంపుతున్నట్లు ప్రకటించాడు. భారతదేశానికి త్వరలో స్వయం ప్రతిపత్తి, గవర్నర్ జనరల్ కార్యనిర్వాహక మండలిలో ఒక భారత పౌరునికి సభ్యత్వం క్రిప్స్ ప్రతిపాదనల్లో ముఖ్యమైనవి.

**క్విట్ ఇండియా ఉద్యమం**

- 1942, జూలైలో వార్ధాలో సమావేశమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బ్రిటిషర్లు దేశం వదిలి వెళ్లిపోవాలని (క్విట్ ఇండియా) తీర్మానించింది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో గాంధీజీ 'డూ ఆర్ డై' నినాదం ఇచ్చారు.

**సీఆర్ ఫార్ములా**

- స్వాతంత్ర్య సాధనకు కాంగ్రెస్, ముస్లింలీగ్ ఉమ్మడిగా కృషి చేయాలని 1944లో సీ రాజగోపాలాచారి (సీఆర్) ఒక సూత్రాన్ని ప్రతిపాదించారు. ఈ ఫార్ములాను ముస్లిం లీగ్ వ్యతిరేకించింది.

**వేవెల్ ప్రణాళిక–1945**

- భారత్‌లో బ్రిటిష్ హైకమిషనర్‌ను నియమించడం, గవర్నర్ జనరల్‌కు వీటో అధికారం ఇవ్వడం, దీనిలోని ముఖ్యాంశాలు.

**కేబినెట్ మిషన్–1946**

- 1946లో బ్రిటిష్ ప్రధాని అట్లీ భారత్‌కు అధికార బదిలీకి సంబంధించి పార్లమెంట్‌లో ఒక చారిత్రక ప్రకటన చేశాడు. బ్రిటన్ క్యాబినెట్ మంత్రులైన సర్ స్టాఫర్డ్ క్రిప్స్, అలెగ్జాండర్, లార్డ్ పెథిక్స్ లారెన్స్ సభ్యులుగా మంత్రుల బృందాన్ని భారత్‌కు పంపాడు. రాజ్యాంగాన్ని రూపొందించుకుంటే స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి అభ్యంతరం లేదని మంత్రుల బృందం ప్రకటించింది.

**ఆరో దశ (1947-50)**

**అట్లీ ప్రకటన**

- బ్రిటిష్ ప్రధాని అట్లీ 1947, ఫిబ్రవరి 20న బ్రిటిష్ ప్రభుత్వం జూన్ 30 నాటికి భారత్ నుంచి వైదొలుగుతుందని కామన్స్ సభలో ప్రకటించాడు. దీన్నే అట్లీ ప్రకటన అంటారు.

**భారత స్వాతంత్ర్య చట్టం-1947**

- భారతదేశ వ్యవహారాల నిర్వహణ, నియంత్రణ కోసం రూపొందించిన చివరి చట్టం ఇది. 1947, ఆగస్టు 15 నుంచి అమల్లోకి వచ్చింది. భారత్, పాకిస్థాన్ అనే రెండు స్వతంత్ర రాజ్యాల ఏర్పాటు, స్వదేశీ సంస్థానాలపై బ్రిటిష్ సార్వభౌమాధికారం రద్దు, వైస్రాయ్ పదవి రద్దు, బ్రిటిష్ రాణికి ఉన్న చక్రవర్తి అనే బిరుదు రద్దు దీనిలోని ముఖ్యాంశాలు. ఈ చట్టాన్ని యుద్ధం లేకుండా జరిగిన శాంతి ఒప్పందంగా పేర్కొంటారు.

## రాజ్యాంగ పరిషత్తు

- భారత రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్తు రూపొందించింది. రాజ్యాంగ పరిషత్తుకు 1946 జూలై–ఆగస్టులో ఎన్నికలు జరిగాయి. రాజ్యాంగ పరిషత్తులోని మొత్తం సభ్యుల సంఖ్య–389. 292 మంది బ్రిటిష్ ఇండియా నుంచి ఎన్నికవగా, 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి నామినేట్ అయ్యారు. నలుగురు చీఫ్ కమిషనర్ ప్రాంతాల నుంచి ఎన్నికయ్యారు.

**రాజ్యాంగ పరిషత్తు సమావేశాలు**

**మొదటి సమావేశం (1946, డిసెంబర్ 9)**

- గవర్నర్ జనరల్ వేవెల్ సూచనల మేరకు ఈ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాత్కాలిక అధ్యక్షుడు సచ్చిదానంద సిన్హా, ఉపాధ్యక్షుడు ఫ్రాంక్ ఆంటోని.

**రెండో సమావేశం (1946, డిసెంబర్ 11)**

- ఈ సమావేశానికి శాశ్వత అధ్యక్షుడిగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, శాశ్వత ఉపాధ్యక్షులుగా HC ముఖర్జీ, వీజే కృష్ణమాచారి ఎన్నికయ్యారు. బెనగల్ నరసింగరావును రాజ్యాంగ పరిషత్తు సలహాదారుడిగా ఎన్నుకున్నారు.

**11వ సమావేశం (1949, నవంబర్ 26)**

- ఈ సమావేశంలో భారత రాజ్యాంగానికి ఆమోదం లభించింది. 1950, జనవరి 24న జరిగిన 12వ సమావేశం నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.
- ఈ విధంగా రాజ్యాంగాన్ని తయారు చేసి ఆమోదించడానికి రాజ్యాంగ పరిషత్తు 12 సమావేశాలు నిర్వహించింది. రాజ్యాంగ రచనకు పట్టిన కాలం రెండేండ్ల 11 నెలల 18 రోజులు. రాజ్యాంగ రచన కోసం 64 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. రాజ్యాంగంలో మొదట 395 అధికరణలు, 8 షెడ్యూళ్లు, 22 భాగాలు ఉంటే.. ప్రస్తుతం 468 అధికరణలు, 12 షెడ్యూళ్లు, 24 భాగాలు ఉన్నాయి. అందుకే భారత రాజ్యాంగాన్ని ప్రపంచ రాజ్యాంగాలన్నింటిలో కంటే అతిపెద్దదిగా పిలుస్తారు. రాజ్యాంగ చిహ్నం ఐరావతం. బీఆర్ అంబేద్కర్‌ను రాజ్యాంగ నిర్మాతగా వ్యవహరిస్తారు. భారత రాజ్యాంగానికి ఆధార రాజ్యాంగాల సంఖ్య 60. రాజ్యాంగ పరిషత్తులో నామినేటెడ్ సభ్యుల సంఖ్య15. రాజ్యాంగ పరిషత్తుకు కార్యదర్శిగా హెచ్‌వీ అయ్యంగార్ వ్యవహరించారు.